క్లుప్తంగా

అన్నమాచార్యలో టెక్ ఎక్స్‌పో



విజేతలకు బహుమతులను అందజేస్తున్న కళాశాల అధికారులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ స్థాయి టెక్‌ఎక్స్‌పో ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సి.నాదముని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమ మేధోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈవెంట్‌లో జరిగిన పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులు సర్క్యూట్స్‌ను మరింత రీడిజైన్ చేయాలని సూచించారు. అనంతరం టెక్స్‌ఎక్స్‌పో ఈవెంట్‌లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు బహుమతులను అందజేశారు. ఈవెంట్‌లో నాలుగు రాష్ట్రాలకు చెందిన పలు కళాశాలలకు చెందిన ఈఈఈ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ కేసుల కొట్టివేత



హర్షం వ్యక్తం చేస్తున్నన విద్యార్థి సంఘాల నాయకులు

తిరుపతి సిటీ: తెలుగుదేశం ప్రభుత్వంలో 2017లో ఎస్వీయూ రిజిస్ట్రార్‌గా వ్యవహరించిన దేవరాజులనాయుడు అవినీతి, అక్రమాలపై గళమెత్తిన వైఎస్ఆర్ సీపీ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలపై నమోదైన అక్రమ కేసులను గురువారం తిరుపతి 4వ ఏడీజే న్యాయస్థానం కొట్టివేసింది. ఈ సందర్భంగా వర్సిటీలో ఆ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అక్రమంగా నాడు టీడీపీ ప్రభుత్వం తమపై నిరాధారమైన కేసులు మోపిందన్నారు. వైఎస్ఆర్ సీపీ విద్యార్థి నాయకుడు వి.హరిప్రసాద్‌రెడ్డి, పోతు మురళీధర్, పి హేమంత్‌కుమార్‌రెడ్డి, డీజే సుధీర్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శివారెడ్డి, చలపతి, శశి, ఏఐవైఎఫ్ కత్తి, రవి, ఎన్ఎస్‌యూఐ అమృతేజ, వసీం అక్రమ్‌తో పాటు 21మందిపై నమోదైన కేసులను కొట్టివేశారు.

తిరునగరిలో హలీం రుచులు



హలీం నేషన్‌లో సిద్ధంగా ఉన్న వంటకాలు

తిరుపతి కల్చరల్: రంజాన్ మాసం సందర్భంగా తిరుపతి నగరంలో ప్రత్యేక వంటకమైన హలీం రుచులు ప్రత్యేకంగా అందిస్తున్నారు. హలీం నేషన్ పేరుతో నిర్వాహకులు ఇలియాస్, ఎస్‌కే.జానీ ఎయిర్ బైపాస్ రోడ్డులో హలీం నేషన్ సెంటర్ ద్వారా ప్రజలకు సరికొత్త రుచులు అందిస్తున్నారు. హలీం నేషన్ సెంటర్లను నగరంలోని కేటీ రోడ్డు, సీతమ్మనగర్, కరకంబాడి రోడ్డు తదితర ప్రాంతాల్లో సైతం ఏర్పాటు చేశారు. ఈ మాసంలో హలీం కొనుగోలు చేసిన వారికి కూపన్లు ఇచ్చి రంజాన్ రోజున తీసే లక్కీడిప్ ద్వారా గెలుపొందిన విజేతలకు ఐ ఫోన్‌లు బహుమతులుగా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.



ఉచిత పశు వైద్య శిబిరం



బ్రాహ్మణపట్టు పశు వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బ్రాహ్మణపట్టు పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరో రోజు గురువారం గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పశు సంరక్షణ వాటి ఆరోగ్య ప్రాముఖ్యత మొదలైన అంశాలపై చర్చించారు. అనంతరం రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్రాహ్మణపట్టు గ్రామంలో వ్యవసాయ క్షేత్ర పరిశీలనలో భాగంగా గమనించిన పంటలు, వాటిని ఆశించే తెగుళ్ల చీడపీడలతో కలుగుతున్న నష్టాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. పశు వైద్యాధికారులు డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ దేవకి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ శైలజ, జాతీయ సేవా పథకం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తొలి ఓటుకు మేం సిద్ధం



తొలిసారి ఓటు వేయాలన్న ఉత్సాహంతో నూతన ఓటర్లు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల్లో ఎస్వీ యూనివర్సిటీ ఒకటి. వివిధ రాష్ట్రాలతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఈ యూనివర్సిటీకి వస్తుంటారు. యూనివర్సిటీ ఆవరణలోని ప్రకాశం భవనంలో మొదటి ఏడాది డిగ్రీ చదివే విద్యార్థులు సార్వత్రిక ఎన్నికల్లో తొలి ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా ఓటు వేసే వేలును చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

నేతల ఫొటోలు తొలగించండి

- ఎమ్మార్పీ ధరల బోర్డులు తప్పనిసరి
- అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు
- ఆర్టీసీ దుకాణదారులతో సమావేశం



దుకాణదారులకు సూచనలు చేస్తున్న అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు

తిరుపతి అర్బన్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో దుకాణాల వద్ద రాజకీయ నాయకుల ఫొటోలు ఉంటే వెంటనే తొలగించాలని ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు స్పష్టం చేశారు. గురువారం తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లోని తమ చాంబర్‌లో దుకాణదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల వద్ద రాజకీయ పార్టీలకు చెందిన బోర్డులు, ఫ్లెక్సీలు, ఫొటోలు ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మరో వైపు ఎమ్మార్పీ ధరల పట్టిక బోర్డులు తప్పక ఉంచాలని చెప్పారు. ఎమ్మార్పీ ధరలకే వస్తువులు విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. నిషేధిత వస్తువులను విక్రయిస్తే ఆర్టీసీ నిబంధనల మేరకు చర్యలుంటాయని వివరించారు. అన్ని దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతోపాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీఆర్ కుమార్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పాత సత్రంకాడ ఇండ్లు, చెంగన్న ఇండ్లు, బొప్పరాజుపల్లి, నూతిగుంటపల్లి, బీరమాకులకండ్రిగ గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు గోవర్దన్, హిమాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ పంచాయతీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బాబురెడ్డి, శంకర్ రెడ్డి, యశ్వంత్, భాస్కర్‌రెడ్డి, మునిక్రిష్ణారెడ్డి, ఎల్లయ్య, మోహన్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ అండ

- పాస్టర్‌లకు ప్రతి నెలా రూ.5 వేలు గౌరవ వేతనం
- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇతోధిక సాయం
- క్రిస్టియన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



క్రిస్టియన్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



అభివాదం చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: నియోజకర్గంలో అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం జగనన్న క్రిస్టియన్‌ల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలియజేశారు. గురువారం చంద్రగిరి సెయింట్ పాల్ చర్చి ఆవరణలో మండల క్రిస్టియన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు ప్రతి నెలా గౌరవ వేతనం రూ.5 వేలు నగదు అందజేసి గౌరవిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా శ్మశాన వాటికలకు స్థలం కేటాయింపు, కమిటీ హాళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా తన వ్యక్తిగత నిధులతో నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్లకు ఇతోధికంగా సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. చర్చిలకు రూ.30 వేలు విలువ చేసే మైక్ సెట్‌లను అందించామన్నారు. అంతే కాకుండా పాస్టర్లలకు వ్యక్తిగతంగా గౌరవ వేతనం అందజేశామన్నారు. అలాగే ఏటా క్రిస్మస్ పండుగ రోజున క్రిస్మస్ కానుకలు అందించామని తెలియజేశారు. సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ సీఎం జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో కమిటీ హాలు, శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంతగా క్రిస్టియన్లకు సీఎం జగన్ సహకారం అందించారని వైఎస్ఆర్ సీపీ తిరుపతి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాల్ రాజు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి క్రిస్టియన్‌లకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలియజేశారు. క్రిస్టియన్‌ల తరపున మేమంతా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. చర్చ్ ఫాదర్‌లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించారు. అంతకు ముందు గజ మాలతో మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.



చలువ పందిళ్ల చల్లదనం

భానుడి భగభగలకు రోడ్లపైకి రావడానికే జనం భయపడుతున్నారు. ఇక రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరీ దారుణం. పదిహేను రోజులుగా మండుతున్న ఎండలకు తిరుపతి నగరంలోని గోవిందరాజు స్వామి ఆలయం వద్ద భక్తులకు ఎండ నుంచి విముక్తి కలిగించేందుకు కొబ్బరి కీతులతో చలువ పందిళ్లు వేశారు ఇదే క్రమంలో నగరంలోని బజారు వీధి, పూల వీధి ప్రాంతాల్లో ఎండలను తట్టుకునేలా దుకాణాల వద్ద చలువ పందిళ్లను వేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో వెళ్లే పాదచారులు, వాహనదారులు సైతం కొంతసేపు అక్కడ సేదతీరుతున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి




ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

తిరుపతి కల్చరల్: ఏర్పేడు మండలం, కోబాక గ్రామ పంచాయతీ మిట్ట, ఎస్టీ ఎరుక కాలనీలోని తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ తమను బెదిరిస్తున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఎస్టీ కాలనీకి చెందిన బాధితులు జి.రామసుబ్బమ్మ, జి.వెంకటేశ్వర్లు, నాగయ్య మాట్లాడారు. ఏర్పేడు మండలం, కోబాక గ్రామ పంచాయతీ మిట్టలో 15 కుటుంబాలు నివాసముంటూ బతుకుతున్నామన్నారు. ఇదే కాలనీలో 40 ఏళ్ల క్రితం వెంకటయ్య కుటుంబం భూమి లేకపోయినా గుడిసెలు వేసుకుని ఉండేవారని, అయితే ఉద్యోగ రీత్యా గ్రామం వదలి వెళ్లిపోయారన్నారు. అయితే కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వెంకటయ్య కుమారుడు అరుణ్ కాలనీలోని తమ నివాస స్థలాలను దౌర్జన్యంగా కబ్జా చేసి ఆక్రమించుకుంటున్నారని, దీనిపై ప్రశ్నించిన తమపై దాడి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళితే రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి కాలనీలో భూమి ఆక్రమణను అరికట్టేందుకు ప్రయత్నించినా ఎదురు దాడికి దిగుతూ బెదిరిస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏప్రిల్‌లో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీకోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.750 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీరామపట్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.

సామాజిక చైతన్య గొంతుక



నాగలి కూడా ఆయుధమే కవితా సంపుటి పుస్తకాన్ని పరిచయం చేస్తున్న అతిథులు, వక్తలు

- నాగలి కూడా ఆయుధమే పుస్తక పరిచయ కార్యక్రమంలో వక్తలు ఉద్ఘాటన

తిరుపతి కల్చరల్: సమకాలీన సామాజిక చైతన్య గొంతుకగా నాగలి కూడా ఆయుధమే పుస్తకం నిలుస్తుందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఈ తరం కవితా వేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం యూత్ హాస్టల్లో కవి కొమ్మవరపు విల్సన్‌రావు కవితా సంపుటి అయిన నాగలి కూడా ఆయుధమే పుస్తకం పరిచయ సభ ఘనంగా నిర్వహించారు. ఈ తరం కవితా వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్వేత డైరెక్టర్ భూమన్, పుస్తక సమీక్షకుడిగా ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, విశిష్టత అతిథిగా మహిళా వర్సిటీ తెలుగు శాఖాధిపతి డాక్టర్ వై.సుభాషిణి హాజరయ్యారు. నాగలి కూడా ఆయుధమే పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా సమకాలీన సామాజిక వాస్తవిక అంశాలు, మానవీయ విలువలపై మాట్లాడిన కవిత్వంగా వారు పేర్కొన్నారు. భూమన్ మాట్లాడుతూ మానవ చైతన్యాన్ని కాంక్షిస్తున్న కవిగా విల్సన్‌ను అభివర్ణించారు. డాక్టర్ వై.సుభాషిణి మాట్లాడుతూ అమానవీయత మీద ఎక్కుపెట్టిన కవితాస్త్రంగా నాగలి కూడా ఆయుధమే పుస్తకమని తెలియజేశారు. పుస్తక సమీక్షకుడు పీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగలి కూడా ఆయుధమే పుస్తకంలోని కవిత్వాన్ని, కవి రచనా శైలిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా రచయితలు ఆర్‌సీ కృష్ణస్వామి రాజు, పల్లిపట్టు నాగరాజు, డాక్టర్ కొత్వాలు అమరేంద్ర హాజరు కాగా పలువురు సాహితీ వేత్తలు, రచయితలు సాకం నాగరాజు, డాక్టర్ రాసాని, మూరిశెట్టి గోవింద్, డాక్టర్ మన్నవ గంగాధర్, ఆకుల మల్లేశ్వరరావు, ఆచార్య దామోదరనాయుడు, అంకమనాయుడు పాల్గొన్నారు.



అధికారుల చర్యలు



నగరంలో రాజకీయ పార్టీల హోర్డింగులు, బ్యానర్లు తొలగిస్తున్నారు. సాక్షి దినపత్రికలో 'కనపడని కోడ్' శీర్షికన గురువారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. గురువారం ఆయా ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు తొలగించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



మోహిత్‌ను ఎమ్మెల్యేగా ఆదరించండి

చంద్రగిరి: 'జగనన్న పాలనలో ప్రజలు అందరికీ చెప్పలేనంత మేలు జరిగింది. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుంది' అని చెవిరెడ్డి మంజుల అన్నారు. గురువారం పనపాకం పంచాయతీలోని పనపాకంపేట, పనపాకం హరిజనవాడ, అరిగిలవారిపల్లెలో 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయునిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగు పెట్టిస్తారంటూ చెవిరెడ్డి మంజుల విన్నవించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తామని, కరోనా సమయంలో తమకు చేసిన సాయం ఎన్నటికీ మరువలేమని ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి మంజుల వెంట ప్రతి ఇల్లూ తిరుగుతూ కరపత్రాలను పంచారు.

అన్ని వర్గాలకూ అండ

- పాస్టర్లకు ప్రతి నెలా రూ.5 వేలు గౌరవ వేతనం
- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇతోధిక సాయం
- క్రిస్టియన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



క్రిస్టియన్ల సమావేశంలో అభివాదం చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



క్రిస్టియన్‌ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: నియోజకర్గంలో అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం జగనన్న క్రిస్టియన్‌ల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలియజేశారు. గురువారం చంద్రగిరి సెయింట్ పాల్ చర్చి ఆవరణలో మండల క్రిస్టియన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు ప్రతి నెలా గౌరవ వేతనం రూ.5 వేలు నగదు అందజేసి గౌరవిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా శ్మశాన వాటికలకు స్థలం కేటాయింపు, కమిటీ హాళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా తన వ్యక్తిగత నిధులతో నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్లకు ఇతోధికంగా సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. చర్చిలకు రూ.30 వేలు విలువ చేసే మైక్ సెట్‌లను అందించామన్నారు. అంతే కాకుండా పాస్టర్లకు వ్యక్తిగతంగా గౌరవ వేతనం అందజేశామన్నారు. అలాగే ఏటా క్రిస్మస్ పండుగ రోజున క్రిస్మస్ కానుకలు అందించామని తెలియజేశారు. సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ సీఎం జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో కమిటీ హాలు, శ్వాశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంతగా క్రిస్టియన్లకు సీఎం జగన్ సహకారం అందించారని వైఎస్ఆర్ సీపీ తిరుపతి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాల్ రాజు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి క్రిస్టియన్‌లకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలియజేశారు. క్రిస్టియన్‌ల తరఫున మేమంతా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. చర్చ్ ఫాదర్‌లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించారు. అంతకు ముందు గజ మాలతో మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిను సత్కరిస్తున్న చంద్రగిరి నియోజకవర్గంలోని పాస్టర్లు

ఏప్రిల్‌లో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన శ్రీకోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీకోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.750 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీరామపట్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.

మోహిత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి



పనపాకం పంచాయతీలో ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: 'జగనన్న పాలనలో ప్రజలు అందరికీ చెప్పలేనంత మేలు జరిగింది. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుంది' అని చెవిరెడ్డి మంజుల అన్నారు. గురువారం పనపాకం పంచాయతీలోని పనపాకంపేట, పనపాకం హరిజనవాడ, అరిగిలవారిపల్లెలో 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయునిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగు పెట్టిస్తారంటూ చెవిరెడ్డి మంజుల విన్నవించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తామని, కరోనా సమయంలో తమకు చేసిన సాయం ఎన్నటికీ మరువలేమని ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి మంజుల వెంట ప్రతి ఇల్లూ తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, మట్టా మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, భోస్ చంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వరలక్ష్మి, మల్లం చంద్రమౌళి రెడ్డి, ఢిల్లీశ్వర్ యాదవ్, జూపార్కు డైరెక్టర్ మణియాదవ్, పానేటిచెంగల్రాయులు, సీహెచ్ రెడ్డెప్ప, మాజీ సర్పంచ్ కసా గోపాల్, నాగేశ్వరరావు, ప్రవీణ్, మదన్, అజయ్ కుమార్, మాతయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నా బిడ్డను ఆశీర్వదించండి

- తండ్రికి తగ్గ తనయుడిగా సేవ చేస్తారు
- 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి



తిరుచానూరు పంచాయతీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి(తిరుచానూరు): 'జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి దారుల ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుంది' అని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు. చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజలను భావిస్తూ అడగకుండానే అన్నీ చేశారన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనం ముందుకు వచ్చి ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో మీ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. తిరుచానూరు పంచాయతీలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశారన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ మరింత ఉత్సాహాన్ని తెచ్చిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక మహిళలు చెవిరెడ్డి లక్ష్మీతో కలిసి గ్రామ దేవతల కు ప్రత్యేక పూజలు చేశారు.

అడుగడుగునా అపూర్వ స్వాగతం

తిరుచానూరు పంచాయతీలో నిర్వహిస్తున్న మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ స్వాగతం లభించింది. తమ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కరోనా సమయంలో తమకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. సర్పంచ్ సతీమణి మధురెడ్డి ఆధ్వర్యంలో కర్పూర హారతులు పడుతూ, గజమాలలతో సత్కరించారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని సాయం చెవిరెడ్డి ఒక్కరే చేశారని, ఇతర నియోజకవర్గాలకు సైతం ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదర్శంగా నిలిచారంటూ ప్రజలు చెవిరెడ్డి లక్ష్మీకు వివరించారు. ఇటువంటి గొప్ప నాయకుడు కుమారుడు మాకు ఎమ్మెల్యేగా నిలిస్తే, నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామంటూ ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, బుజ్జి రెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మీ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తన బిడ్డను ఆశీర్వదించాలంటూ అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న చెవిరెడ్డి లక్ష్మి

బ్రాహ్మణపట్టులో ఉచిత పశు వైద్య శిబిరం



బ్రాహ్మణపట్టు పశు వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బ్రాహ్మణపట్టు పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరో రోజు గురువారం గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పశు సంరక్షణ వాటి ఆరోగ్య ప్రాముఖ్యత మొదలైన అంశాలపై చర్చించారు. అనంతరం రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్రాహ్మణ పట్టు గ్రామంలో వ్యవసాయ క్షేత్ర పరిశీలనలో భాగంగా గమనించిన పంటలు, వాటిని ఆశించే తెగుళ్ల చీడపీడలతో కలుగుతున్న నష్టాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. పశు వైద్యాధికారులు డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ దేవకి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ శైలజ, జాతీయ సేవా పథకం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమానికి పెద్దపీట

- పల్లెబాటకు విశేష స్పందన

భాకరాపేట: జగనన్న పాలనలో సంక్షేమానికి పెద్ద పీట వేశారని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవి రెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. పంచాయతీలోని గొల్లపల్లె గ్రామంలో ప్రారంభించిన పల్లెబాట కార్యక్రమంలో తిప్పారెడ్డిగారిపల్లె, కమ్మపల్లె, యడంవారిపల్లె, కొమ్మిశెట్టివారిపల్లె, కొత్తపల్లె, టంగుటూరివారిపల్లె, నాగేవాండ్లపల్లె, తిప్పిరెడ్డిగారిపల్లె, కుమ్మరపల్లె, కోడేకంభంవారిపల్లె గ్రామాల్లో పల్లెబాట సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి సంక్షేమాన్ని అందుకున్నారన్నారు. సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారునికి అందడం ద్వారా ప్రతి కుటుంబం ఆర్థిక పరిపుష్టి సాధించిందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన కృషి ఫలితంగా గ్రామీణ రహదారులు నూతన హంగు సంతరించుకున్నాయన్నారు. గ్రామాల్లో జగనన్న సమావేశ మందిరాలు, యోగా, ధ్యాన మందిరాలు, సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, తాగునీటి బోర్లు, పైపులైన్లు, బీటీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించారన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ మాధవి, మునిరాము, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, అక్బర్, రఘునాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, హరి, సుబ్రమణ్యం, వెంకట్రామయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.



యడమవారిపల్లెలో ప్రచారంలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి



కోడేకంభంవారిపల్లెలో ప్రచారంలో చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

క్లుప్తంగా

వైఎస్ఆర్ సీపీ బైక్ యాత్రికుడు



బైక్ యాత్ర చేస్తున్న అమర్‌నాథ్‌రెడ్డిని అభినందిస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: వైఎస్ఆర్ సీపీ 175కు 175 స్థానాల్లో విజయకేతనం ఎగుర వేయాలని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి చేపట్టిన బైక్ యాత్ర గురువారం చంద్రగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం జగనన్న స్ఫూర్తితో తన వ్యక్తిగత చరిష్మాతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని అమర్‌నాథ్‌రెడ్డి కొనియాడారు. ఆయన తనయుడిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి కోటపై వైఎస్ఆర్ సీపీ జెండాను తప్పక ఎగుర వేస్తారని తెలియజేశారు. తిరుగులేని మెజారిటీ ఖాయమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అమర్‌నాథ్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైఎస్ఆర్ సీపీ విజయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పర్యటించేందుకు చేపట్టిన బైక్ యాత్ర సాహసోపేతమైందని ప్రశంసించారు. బైక్ యాత్ర విజయవంతం కావాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే సీఎంగా జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

తలకోన ప్రాజెక్టు పూర్తి చేయాలి



భాకరాపేట గాంధీ విగ్రహం వద్ద నిరసన


భాకరాపేట: తలకోన అడవుల్లో నుంచి వచ్చే వర్షపు నీటిని చెరువులకు మళ్లించే తలకోన ప్రాజెక్టును పూర్తి చేయాలని తలకోన నీటి సాధన కమిటీ (టీఎన్ఎస్‌కే) ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం భాకరాపేట గాంధీ విగ్రహం వద్ద తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు చెరువుకు తీసిన సప్లయ్ ఛానల్ మరమ్మతులు చేపట్టి నీటిని చెరువులకు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రొంపిచెర్ల మండలాల పరిధిలో ఉన్న 764 చెరువులకు నీరు అందించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. తలకోన ప్రాజెక్టుకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు సహదేవయ్య, అంజయ్య, రెడ్డెప్ప, మహేష్, వెంకటమునినాయుడు, శివ, బాషా, కృష్ణయ్య, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, నాయకులు

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పాత సత్రంకాడ ఇండ్లు, చెంగన్న ఇండ్లు, బొప్పరాజుపల్లి, నూతిగుంటపల్లి, బీరమాకులకండ్రిగ గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు గోవర్ధన్, హిమాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ పంచాయతీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ బాబురెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, యశ్వంత్, భాస్కర్‌రెడ్డి, మునిక్రిష్టారెడ్డి, ఎల్లయ్య, మోహన్, చిరంజీవి, వినోద్, ఈశ్వరయ్య, దుర్గయ్య, నాగూర్ బాషా, సుబ్రమణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇటుక బట్టీ వద్ద మహిళకు కరపత్రం అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి